SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘికశాస్త్రం

## (తెలుగు మీడియం)

## పార్టు - ఎ & బి

**తరగతి : 8)** **(గరిష్ఠ మార్కులు: 80)** **(సమయం : 2.45 గం॥**

---

**మార్కులు: 60** **పార్టు - ఎ** **సమయం: 2 గం॥**

*సూచనలు:*

1. *ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడినది.*
2. *పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.*
3. *పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.*
4. *మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి, ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.*

* * *

### సెక్షన్ - 1

*సూచనలు:* *1) ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.* *4×8=32*

1. కొత్త పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పటానికి పటాలు ఎలా ఉపయోగపడవచ్చో చెప్పండి ? దీని కోసం ఏ ఏ పటాలను అధ్యయనం చేయవలసి ఉంటుంది ?

**(లేదా)**

విదేశీ బట్టలు తగులబెడుతున్న దాంట్లో పాల్గొంటున్న విద్యార్థిగా మిమ్మల్ని మీరు ఊహించుకోండి. ఆ రోజు ఏమి జరిగి ఉంటుంది ? అప్పుడు మీ ఉద్వేగాలు ఎలా ఉంటాయో వివరించండి.

*[Turn Over*

2. అనంతపురం నెలసరి సగటు ఉష్ణోగ్రతలు క్రింది విధంగా ఉన్నవి.

| నెల | గరిష్ట $^0C$ | కనిష్ట $^0C$ |
|---|---|---|
| జనవరి | 30 | 17 |
| ఫిబ్రవరి | 33 | 19 |
| మార్చి | 37 | 22 |
| ఏప్రిల్ | 39 | 26 |
| మే | 39 | 26 |
| జూన్ | 35 | 25 |
| జూలై | 33 | 24 |
| ఆగష్టు | 33 | 24 |
| సెప్టెంబరు | 33 | 23 |
| అక్టోబర్ | 32 | 23 |
| నవంబర్ | 30 | 20 |
| డిశంబర్ | 29 | 18 |

***పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.***

1. అనంతపురంలో సంవత్సరంలో అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత, అతి తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతకు మధ్యగల తేడా ఎంత ?
2. అనంతపురంలో బాగా వేడిగా ఉండే మూడు నెలలు ఏవి ?
3. మే నెలలో గరిష్ట, కనిష్ట సగటు ఉష్ణోగ్రతలలో తేడా ఎంత ?
4. అనంతపురంలో నవంబర్‌లో ఎంత చలిగా ఉంటుంది ?

**(లేదా)**

బెంగాల్ విభజింపబడిన 1905 అక్టోబరు 16ను విషాద దినంగా పాటించారు. ఆ రోజు బెంగాల్‌లో ఎవరూ వంట చెయ్యలేదు. దుకాణాలు అన్నింటిని మూసివేశారు. కలకత్తాలో హర్తాళ్ ప్రకటించారు. ప్రజలు గంగానదిలో స్నానం చేసి 'వందేమాతరం' పాడుతూ వీధుల్లో ఊరేగారు. బెంగాల్ రెండు భాగాల ఐక్యతకు చిహ్నంగా ప్రజలు ఒకరికొకరు రాఖీ కట్టుకున్నారు. ఆ రోజు సాయంత్రం 75,000 మంది ప్రజలు హాజరైన రెండు బహిరంగ సభలలో ఆనందమోహన్ బోస్, సురేంద్రనాథ్ బెనర్జీ ఉపన్యసించారు.

**పై సమాచారం చదివి, క్రింది ప్రశ్నలకు జవాబులు రాయుము.**

1. విషాద దినంగా పాటించిన రోజు ఏది ?
2. ప్రజలు ఏ నదిలో స్నానం చేసి, ఏ గీతం పాడారు ?
3. బెంగాల్ ఐక్యతకు చిహ్నంగా ప్రజలు ఏమి చేశారు ?
4. బహిరంగ సభలలో ఉపన్యసించినది ఎవరు ?


*[Contd..on 3rd page*

3. భోపాల్, ఢిల్లీ, ముంబాయి, సిమ్లాలలో ఏ రెండు ప్రదేశాలు ఒకే రకమైన ఉష్ణోగ్రత తీరును కలిగి ఉంటాయి. ఈ రెండు ప్రదేశాల మధ్య పోలికలు, కారణాలు వివరించండి ?

**(లేదా)**

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు నేడు అందరికీ అందాయా ? దీనిపై మీ అభిప్రాయం తెలపండి ?

4.




**పైన ఇవ్వబడిన పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలిమ్ము.**

1. బంగాళాఖాతంలో గల దీవులు ఏవి ?
2. ఆంధ్రప్రదేశ్ ఉత్తరాన ఉన్న రాష్ట్రాలు ఏవి ?
3. భారతదేశ ఈశాన్య దిక్కున గల రెండు రాష్ట్రాల పేర్లు రాయుము ?
4. భారతదేశ వాయువ్య సరిహద్దున గల దేశముల పేర్లు తెలుపుము ?

**(లేదా)**

మీకివ్వబడిన భారతదేశ పటంలో 1. కోల్‌కత్తా 2. చెన్నై 3. ముంబై 4. అమరావతి లను గుర్తించుము.

## *సెక్షన్ - 2*

*సూచనలు:* *1) ఈ క్రింది ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.* *5×4=20*

5. జమీందారులు చిన్న కోటల్లాంటి ఇళ్లల్లో ఉంటూ సైన్యాన్ని ఎందుకు కలిగి ఉండేవాళ్ళు ?

6. ప్రజల న్యాయమైన కోరికలకు అధికారులు ఒప్పుకోకపోతే ప్రజలు ఏం చేయాలి ?

7. బ్రిటీష్ వాళ్ళు తయారుచేసిన పటాలకు అల్ ఇద్రిస్ లేదా టాలమీ తయారు చేసిన పటాల మధ్య భేదాలు ఏమిటి ?

8. మతతత్వం, లౌకికవాదంలోని సున్నితమైన అంశాలను వివరించండి ?

9. ఉష్ణోగ్రత, వర్షపాతం జీవితాలను ప్రభావితం చేస్తాయని ఎట్లు చెప్పగలవు ?

## *సెక్షన్ - 3*

*సూచనలు:* *1) ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.* *4×2=8*

10. భారతదేశంలో ఋతువులు ఎన్ని ? అవి ఏవి ?

11. దేశ విభజనకు దారితీసిన ఏవైనా రెండు ఘటనలు పేర్కొనుము ?

12. ఎస్కిమోల సామూహిక జీవనాన్ని ప్రశంసించండి ?

13. భూగోళంపై భూమధ్యరేఖ, కర్కటరేఖ, మకరరేఖ, ఆర్కిటిక్ మరియు అంటార్కిటిక్ వలయాలను గీయండి ?

* * * * *

SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

**తరగతి : 8)** **(మార్కులు: 20)** **(సమయం: 30 ని॥**

**విద్యార్థిపేరు:**............................................**క్రమసంఖ్య:**............................................

| సామర్థ్యాలు | విషయావగాహన | ఇ.చ.వ్యా | సమాచార నైపుణ్యాలు | సామాజిక అంశాలపై ప్రతిస్పందన | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 5,6,7,10,11 పార్టు-బి15-29, 33 | 1 | 2, 9 | 3 | 4, 13 పార్టు-బి 14, 30 | 8,12 పార్టు-బి 31,32 | |
| కేటాయించిన మార్కులు | 32 | 8 | 12 | 8 | 12 | 8 | 80 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## పార్టు - బి

*సూచనలు:* *ఎ) సరియైన జవాబును బ్రాకెట్‌నందు గుర్తించుము.*

*బి) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.*

*సి) కొట్టివేతలు, దిద్దడం పరిగణనలోనికి తీసుకొనబడవు.* ***20×1=20***

14. దీనియందు అనేక పటాలు ఉంటాయి. ( )

ఎ) నోట్‌బుక్ బి) టెక్స్టుబుక్ సి) అట్లాస్ డి) మ్యాపు పుస్తకం

15. నార్వేను ............... దేశము అని అంటారు. ( )

ఎ) ఉదయించే సూర్యుడు బి) అర్ధరాత్రి సూర్యుడు

సి) సాయంకాల సూర్యుడు డి) మిట్టమధ్యాహ్న సూర్యుడు

16. మకర రేఖపై సూర్యుడు ....... న ప్రకాశిస్తాడు. ( )

ఎ) ఫిబ్రవరి 22 బి) మార్చి 21 సి) సెప్టెంబర్ 23 డి) డిశంబర్ 22

*[Turn Over*

17. వోస్టోక్ కేంద్రం ...... లో ఉన్నది. ( )

ఎ) అమెరికా బి) ఆస్ట్రేలియా

సి) ఆర్కిటిక్ ప్రాంతం డి) అంటార్కిటికా

18. టండ్రా ప్రాంతాలలో సూర్యుడు ఉదయించని నెలలు ఏవి ? ( )

ఎ) ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ బి) మే, జూన్, జూలై

సి) ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్ డి) నవంబర్, డిశెంబర్, జనవరి

19. ధృవ ప్రాంతాలలో రవాణాకు ఉపయోగించే స్లెడ్జ్ బళ్లను ........... లాగుతాయి. ( )

ఎ) ఒంటెలు బి) ధృవపు ఎలుగుబంట్లు

సి) సీల్ చేపలు డి) కుక్కలు

20. భూమి ఉపరితలానికి చేరుకునే సౌర వికిరణాన్ని .... అంటారు. ( )

ఎ) సూర్యపుటం బి) వికిరణం

సి) పతన కోణం డి) పరావర్తనం

21. పటాల తయారీదారులకు పితామహుడు ......... ( )

ఎ) అనాక్సిమాండర్ బి) గెరార్డస్ మెర్కటర్

సి) ఆల్ఇద్రిసి డి) టాలమీ

22. శాశ్వత భూమి శిస్తు విధానం ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్ ..... ( )

ఎ) వారన్‌హేస్టింగ్స్ బి) వెల్లస్లీ సి) కార్న్‌వాలీస్ బి) డల్హౌసి

23. తెలంగాణాలో భూస్వాములను ...... అని అంటారు. ( )

ఎ) పట్వారీ బి) పటేల్ సి) జమీందారు డి) దొర

24. 1800 ప్రాంతంలో రాయలసీమ 8 మంది ..... పాలనలో ఉండేది. ( )

ఎ) పాలెగార్లు బి) జమీందార్లు

సి) భూస్వాములు డి) సామంత రాజులు

25. కృష్ణా పత్రికను స్థాపించినవారు ............ ( )

ఎ) ప్రకాశం పంతులు బి) ముట్నూరి కృష్ణారావు

సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) గాడిచర్ల హరిసర్వోత్తమరావు

*[Contd..on 3rd page*

26. భారత జాతీయ కాంగ్రెస్ తొలి సమావేశానికి అధ్యక్షత వహించినవారు. (        )

ఎ) ఎ.ఓ. హ్యూమ్        బి) సర్. ఆర్థర్ కాటన్

సి) డబ్ల్యు.సి. బెనర్జీ        డి) నౌరోజి

27. చౌరీచౌరా సంఘటన జరిగిన సంవత్సరం ....... (        )

ఎ) 1922     బి) 1915     సి) 1920     డి) 1917

28. క్విట్ ఇండియా ఉద్యమ నినాదం ......... (        )

ఎ) చావండి లేదా బ్రతకండి        బి) చేయండి లేదా చావండి


సి) చస్తూ బ్రతకండి        డి) లెండి పోరాడండి

29. ముస్లింలీగ్ ......... కావాలంటూ పట్టుబట్టింది. (        )

ఎ) ప్రత్యేక పాకిస్తాన్        బి) హిందూస్తాన్

సి) బంగ్లాదేశ్        డి) పైవేవీ కావు

30.




పై సంఖ్యా రేఖ ఆధారంగా $-5^0C$ నుండి $5^0C$ వరకు ఎన్ని డిగ్రీల ఉష్ణోగ్రత తేడా ఉంది ............ (        )

ఎ) $0^0$     బి) $-5^0$     సి) $5^0C$     డి) $10^0C$

31. ధృవాల దగ్గర కంటే ........ వద్ద ఎక్కువ వేడిగా ఉంటుంది. (        )

ఎ) కర్కటరేఖ     బి) మకరరేఖ     సి) భూమధ్యరేఖ డి) పైవన్నీ

32. బ్రిటీష్ పాలనలో ...... ను దాదాబాయి నౌరోజి అధ్యయనం చేశారు. (        )


ఎ) ఆర్థిక ప్రభావం        బి) మత ప్రభావం

సి) సామాజిక ప్రభావం    డి) పైవేవీ కావు

33. గాంధీజీ ......... సంవత్సరంలో దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చారు. (        )

ఎ) 1915     బి) 1920     సి) 1930     డి) 1945

* * * * *


72°
76°
80°
84°
88°
92°
96°
36°
32°
28°
24°
20°
16°
12°
8°
36°
32°
28°
24°
20°
16°
14°
8°
72°
76°
80°
84°
88°
92°

* * * * *